# ఘర్షణ - రకాలు

పల్లవి : స్పర్శించే తలముల మధ్య ఘర్షణ బలమూ
చలన దిశకు వ్యతిరేకంగా పనీ చేయునూ
స్థిరమైన వస్తువుకు స్థైతిక ఘ ర్ష ణ
కదిలేటి వస్తువుకుండును జారుడు ఘ ర్ష ణ
దొర్లేటి వస్తువుదే కద దొర్లుడు ఘ ర్ష ణ ॥స్పర్శించే॥

చరణం: ఏదైనా ఒక తలముపై వస్తువునూ ఉంచితే
తలముకు వస్తువుకూ మధ్య పనిచేయును స్థైతిక ఘర్షణ
రెండు సమతలాలకున్న
సూక్ష్మమైన బుడిపెల మధ్య
అంతర్గత బంధాలే ఘర్షణకు
కారణం కారణం కారణం ॥స్పర్శించే॥

చరణం: బల్ల మీద వస్తువునూ కదిలించామంటే..
బల్లకు వస్తువుకు మధ్య ఉంటుంది జారుడు ఘర్షణ
బుడిపెల మధ్య బంధాలూ
వీగిపోయి వస్తువు కదులును
అందువల్ల జారుడు ఘర్షణ బలం
తక్కువ తక్కువ తక్కువ ॥స్పర్శించే॥

చరణం: గుండ్రటి బంతి వంటి వస్తువు దొర్లుతు ఉంటే
తలముకు బంతికి మధ్యన ఉంటుంది దొర్లుడు ఘర్షణ
వస్తువు పై పనిచేసే
దొర్లుడు ఘర్షణ
స్థైతిక జారుడు ఘర్షణల కంటే
తక్కువ తక్కువ తక్కువ ॥స్పర్శించే॥

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

రచన
వి.నాగమూర్తి